మహిళా హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

● జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శ్రీవాణి

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శ్రీవాణి

సూర్యాపేట, జూన్ 1 : మహిళల రక్షణకు హక్కులు, చట్టాలు ఎన్నో ఉన్నాయని వాటిపై ప్రతి మహిళా అవగాహన కలిగి ఉండాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శ్రీవాణి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళల వేధింపులుపై అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీహెచ్ ప్రియాంకతో కలిసి పాల్గొని మాట్లాడారు. ఉద్యోగులు వారు పనిచేసే చోట సోదర భావం, ఐక్యతతో పని చేయాలన్నారు. మహిళలను అవమాన పరుచడం, వేదింపులకు గురిచేయడం వంటివి చేయరాదన్నారు. పని చేసే చోట లైంగిక వేదింపులకు గురైతే మహిళా కమిటీలకు ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లాలోని లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నామని వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కుటుంబంలో చిన్న పిల్లల నుంచే నైతిక విలువలు నేర్పాలని, ఎక్కడా లింగ వివక్ష చూపొద్దన్నారు. అనంతరం మహిళల చట్టాలు, హక్కులపై జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ సత్యనారాయణ పిళ్లై అవగాహన కల్పించారు. సమావేశంలో డీడబ్ల్యూఓ వెంకటరమణ, జడ్పీ సీఈఓ అప్పారావు, డీఆర్‌డీఓ మధుసూన్‌రాజు, డీఏఓ సతీశ్‌కుమార్, సీపీఓ కిషన్, జడ్పీ డిప్యూటీ సీఈఓ శిరిషా పాల్గొన్నారు.

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డికి రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డికి పూలబొకె అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎన్ఆర్ఐ భరత్‌కుమార్

నాగారం, జూన్ 1 : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి వ్యక్తిగత పనులపై లండన్ వెళ్లిన విషయం తెలిసిందే. శనివారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, నాగారం గ్రామానికి చెందిన గుండగాని అంబయ్య కుమారుడు, ఎన్ఆర్ఐ భరత్ మాజీ మంత్రిని లండన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. పూల బొకె అందజేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లాలో నాటుసారా లేకుండా చేయాలి

● ఎస్పీ రాహుల్ హెగ్డే

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట సిటీ, జూన్ 1 : నాటు సారా తయారి చేసే వారిపై పటిష్ట నిఘా ఉంచి జిల్లాలో నాటు సారా లేకుండా పోలీస్, ఎక్సైజ్ శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. ఉమ్మడి నల్లగొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సంతోశ్‌రెడ్డి, సూర్యాపేట జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మణ్‌నాయక్‌తో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన పోలీస్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖల అధికారుల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాను సారం నాటు సారాను పూర్తిగా నిర్మూలించాలన్నారు. పాత నేరస్తులపై నిఘా ఉంచి సారాయి తయారీ సామగ్రి బెల్లం, పట్టిక ఎక్కడ నుంచి వస్తుందో గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. అలవాటుగా నేరాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఆదేశించారు. గత ఎన్నికల సమయంలో సారాయి, బెల్లం, పట్టిక కేసుల్లో ఉన్న వ్యక్తులను బైండోవర్ చేసి మళ్లీ అలాంటి నేరాలు చేయకుండా అవగాహన కల్పించాలన్నారు.

జిల్లా సరిహద్దు గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని పేర్కొన్నారు. సమావేశంలో డీఎస్పీలు రవి, శ్రీధర్‌రెడ్డి, డీసీఆర్‌బీ డీఎస్పీ మట్టయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు, జిల్లా సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

కోదాడ కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్షుడిగా సత్యనారాయణ

కార్పెంటర్స్ నూతన అధ్యక్షుడు సత్యనారాయణతో కమిటీ సభ్యులు

కోదాడ రూరల్, జూన్ 1 : కోదాడ పట్టణ కార్పెంటర్స్ యూనియన్ నూతన అధ్యక్షుడిగా రేవూరి సత్యనారాయణ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పెంటర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో విశ్వబ్రహ్మణ రాష్ట్ర నాయకుడు మోత్కూరి వీరభద్రాచారి, ప్రచార కమిటీ సభ్యుడు ఆరోజు విద్యాచారి, మాజీ ప్రధాన కార్యదర్శి తల్లోజు నరసింహాచారి, మాజీ ఉపాధ్యక్షుడు శ్రీకాకుళం పూర్ణచారి, మల్లెల అనంతచారి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327724-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతం బాధ్యత ప్రజాప్రతినిధులదే

● ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నేరేడుచర్ల : సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నేరేడుచర్ల, జూన్ 1 : ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులదేనని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. శనివారం నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం విద్య బోధించే విషయం తల్లిదండ్రులందరికీ తెలియకపోవచ్చున్నారు. విద్యా సంవత్సరానికి ముందే బడుల్లో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించి, అన్ని మౌలిక వసతులు కల్పించినప్పుడే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే 50 శాతం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంగ, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ధనమూర్తి, హుజూర్‌నగర్ ప్రాంతీయ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు కాంత్రి కుమార్, పద్మావతి పాల్గొన్నారు.

సూర్యాపేట అర్బన్ : నిరాదరణకు గురవుతున్న ప్రభుత్వ విద్యా సంస్థలను నిలబెట్టె బాధ్యత ప్రజా ప్రతినిధులదేనని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను నియమిస్తున్న ప్రభుత్వం విద్యార్థుల ప్రవేశాలు పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో ధర మూర్తి, లింగయ్య పాల్గొన్నారు.

కోదాడ : విద్యార్థుల నమోదు లేక మూతపడే స్థితికి వస్తున్న ప్రభుత్వ విద్యా సంస్థలను నిలబెట్టే బాధ్యత ప్రజా ప్రతినిధులదేనని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యంతో ప్రభుత్వ విద్యారంగం సంక్షోభంలోకి నెట్టివేయబడిందన్నారు. గత మూడేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో, స్కావెంజర్లను నియమించకపోవడం అత్యంత దారుణమన్నారు. ఆర్థిక అంతరాలు పోవాలంటే ప్రభుత్వ బడులు నిలబడాలని పేర్కొన్నారు. సమావేశంలో కోదాడ ప్రాంతీయ అధ్యక్షుడు వెంకటరమణ, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి, టి.ఏపీఆర్‌పీఏ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం వెంకట్‌రెడ్డి, యూటీఎఫ్ బాధ్యులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి

బొడ్రాయిబజార్ : పట్టణంలోని భక్తాంజనేయస్వామి ఆలయంలో పూజలో పాల్గొన్న భక్తులు

హనుమజ్జయంతి వేడుకలను సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలో పాల్గొన్నారు. అర్చకులు స్వామి వారిని పంచామృతాలతో అభిషేకించి ప్రత్యేకంగా పట్టు వస్త్రాలతో అలంకరించారు. తమలపాకులతో సహస్రనామార్చన, హోమాలను శాస్త్రోక్తంగా జరిపించారు. భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం చేసి 13 రకాల ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. సువర్చలా సమేత ఆంజనేయస్వామి వారికి శాంతి కల్యాణంను వేద మంత్రాలతో నిర్వహించారు. ఆలయ కమిటీలు, దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ చేశారు. దేవస్థాన సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

- నమస్తే తెలంగాణ న్యూస్ నెట్‌వర్క్

నేరేడుచర్ల : నేరేడుచర్లలో ఆలయంలో పూజలో పాల్గొన్న భక్తులు

రామాలయ నిర్మాణానికి మై హోం విరాళం



చెక్కును అందజేస్తున్న పరిశ్రమ ప్రెసిడెంట్ వర్క్స్ యూనిట్ హెడ్ శ్రీనివాస్‌రావు

మఠంపల్లి, జూన్ 1 : మండలంలోని చౌటపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి మేళ్లచెరువుకు చెందిన మై హోం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.5 లక్షల చెక్కును పరిశ్రమ ప్రెసిడెంట్ వర్క్స్, యూనిట్ హెడ్ ఎన్.శ్రీనివాస్ రావు ఆలయ కమిటీ ఛైర్మన్ పేరం ఏడుకొండలుకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చౌటపల్లి గ్రామంలో గడిచిన రెండు సంవత్సరాల్లో రూ.60 లక్షలను సోషల్ రెస్పాన్సిబిటిటీలో భాగంగా అభివృద్ధికి ఖర్చు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బి.ప్రతాప్‌రెడ్డి, బి.కోటమ్మ, ఈ.నాగలక్ష్మి, ఎస్.సైదులు, ఎస్.జగన్మోహన్‌రెడ్డి, ఈ.అచ్చిరెడ్డి, ఆర్.కొండల్, కె.వెంకట్‌రెడ్డి, ఆర్.శేఖర్, జె.పూర్ణం, భాస్కర్, లచ్చయ్య పాల్గొన్నారు.

మైసయ్య మృతి తీరని లోటు

● సీపీఎం జిల్లా కార్యదర్శి నాగార్జునరెడ్డి

గరిడేపల్లి, జూన్ 1 : సీపీఎం సీనియర్ నాయకుడు, మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన మండవ మైసయ్య మృతి పార్టీకి తీరని లోటు అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. మైసయ్య అనారోగ్యంతో మృతి చెందగా శనివారం ఆయన మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ఆయన వెంట పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోట గోపి, మండల కార్యదర్శి యాకూబ్, గ్రామ కార్యదర్శి నందపాటి మట్టయ్య, నాయకులు తుమ్మల సైదయ్య, భిక్షం, శ్రీనివాస్, వెంకటప్పయ్య, తిరుపయ్య, సుందరయ్య ఉన్నారు.

బేతవోలులో వ్యవసాయ మోటార్లు చోరీ

చిలుకూరు, జూన్ 1 : మండలంలోని బేతవోలు గ్రామంలో 10 వ్యవసాయ మోటార్లు చోరికి గురైన ఘటన శనివారం జరిగింది. రైతులు పొలం పనుల్లో భాగంగా పొలాల వద్దకు వెళ్లి చూడగా మోటార్లు చోరికి గురైనట్లు గుర్తించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఆర్థిక సాయం

బొడ్రాయిబజార్, జూన్ 1 : పట్టణంలోని 36వ వార్డుకు చెందిన పూర్ణమళ్ల క్రాంతికుమార్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. నిరుపేద కుటుంబం కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఫారూక్ శనివారం క్రాంతికుమార్ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు.

3న మేళ్లచెర్వు గురుకులంలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు

మేళ్లచెర్వు, జూన్ 1 : మేళ్లచెర్వులోని గిరిజన సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ, బైపీసీ గ్రూప్‌లో ఈ నెల 3న స్పాట్ అడ్మిషన్లు కల్పించనున్నట్లు ప్రిన్సిపాల్ మురళీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల గిరిజన విద్యార్థులు సర్టిఫికెట్లు, పాస్ ఫొటోలతో కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

నివాళి

సూర్యాపేట రూరల్, జూన్ 1 : బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, టేకుమట్ల గ్రామ మాజీ సర్పంచ్ ఉప్పు శ్రీనివాస్ మాతృమూర్తి కౌసల్య (90) అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. మృతదేహాన్ని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ జీడి భిక్షం, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు పిండిగ నాగేందర్, మాలి అనంతరెడ్డి, కాటసాని వెంకట్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, మెట్టు వినోద్, ఉయ్యాల రవి, బొల్లం నాగరాజు ఉన్నారు.

డీటీఓ కార్యాలయంలో ప్లాస్టిక్ కవర్‌ను చూపిస్తున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం

● కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట, జూన్ 1 : ప్లాస్టిక్ రహిత సమాజమే మన ముందున్న లక్ష్యమని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని డీటీఓ, డీపీఆర్ఓ, డీడబ్ల్యూఓ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ప్లాస్టిక్ కవర్స్ వాడే ఉద్యోగులను హెచ్చరించారు. సూర్యాపేట కలెక్టరేట్‌లో ఎట్టి పరిస్థితిలో ప్లాస్టిక్ వాడకం నిషేదంలో ఉంటుందని చెప్పారు. దానిని అందరు పాటించాలని లేని పక్షంలో జరిమానాలు ఉంటాయని తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్‌ని వాడొద్దని దాన్ని అందరూ ఆచరించాలని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాలు, వసతి గృహాలు, మున్సిపాలిటీల్లో ప్లాస్టిక్ బాటిల్స్, కవర్స్ ఎట్టి పరిస్థితుల్లో వినియోగంలోకి రాకుండా చూడాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట డీటీఓ శ్రీనివాస్ రావు, డీపీఆర్ఓ రమేశ్‌కుమార్, డీడబ్ల్యూఓ వెంకటరమణ, ఏఓ సుదర్శన్‌రెడ్డి ఉన్నారు.

మూతపడిన ప్రభుత్వ బడులను తెరిపించాలి

● సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ భద్రయ్య

ఆత్మకూర్.ఎస్ : భజనతండాలో మూతబడిన పాఠశాలను తెరిపించాలని ప్రచారం చేస్తున్న సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ భద్రయ్య

ఆత్మకూర్.ఎస్, జూన్ 1 : మూతబడిన ప్రభుత్వ బడులను తెరిపించి ఉపాధ్యాయులను కేటాయించాలని సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ భద్రయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని మంగలితండా గ్రామ పంచాయతీ ఆవాసం బోజ్యతండాలో ప్రజల వద్దకు వెళ్లి వారి అభిప్రాయాలను సేకరించి మాట్లాడారు. ఆవాస గ్రామాల్లో బడులు మూతబడిన చోట పిల్లలను చదివించుకోవడం తల్లిదండ్రులకు భారంగా మారిందన్నారు. వేదిక కో-కన్వీనర్ రేపాక లింగయ్య మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా సుమారు 80 పాఠశాలలు మూసివేసినట్లు చెప్పారు. మండలంలోని బోజగాని(మంగలి)తండా, జగినితండా, అస్లాతండా, కిష్టసముద్రాం ఆవాసాల్లో నాలుగు ప్రభుత్వ పాఠశాలలు మూతపడినట్లు తెలిపారు. కార్యక్రమంలో చామకూరి నర్సయ్య, నారబోయిన వెంకట్, జి.కోటయ్య, ఆవుల నాగరాజు, నాగేందర్‌నాయక్, మాధవరెడ్డి, యోగానంద, ఆనంద భాస్కర్, క్రాంతికుమార్, పాతులోతు వెంకన్న, రాజశేఖర్, నకిరేకంటి వెంకన్న, అంబేద్కర్, చిరంజీవి, దీకొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు : ఎస్ఐ సైదులు

గరిడేపల్లి : గడ్డిపల్లిలోని విత్తన తయారీ కేంద్రంలో విత్తనాలను పరిశీలిస్తున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

ఆత్మకూర్.ఎస్, జూన్ 1 : నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సైదులు హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తన డీలర్స్, దుకాణదారుల అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. రైతులు విత్తనాలు కొన్న వెంటనే బిల్లు ఇవ్వాలన్నారు. రైతు వారీగా విత్తనాలు అమ్మిన వివరాలను కొనుగోలు రిజిస్టర్‌లో నమోదు చేయాల్సిందిగా సూచించారు. అనంతరం ఏఓ దివ్య, సిబ్బందితో కలిసి ఆత్మకూర్.ఎస్, ఏపూరులోని విత్తన దుకాణాలను తనిఖీ చేసి ఇన్వాయిస్, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. కార్యక్రమంలో విత్తన డీలర్లు సుధాకర్‌రెడ్డి, వినయ్, పూల్‌సింగ్, విష్ణువర్ధన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చిలుకూరు : డీలర్లు రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని తాసీల్దార్ ధ్రువకుమార్ అన్నారు. మండల వ్యాప్తంగా సహకార సంఘాల్లో, ఎరువుల దుకాణాల్లో ఏఓ శ్రీధర్‌తో కలిసి తనిఖీలు నిర్వహించి మాట్లాడారు. విత్తనాలను బ్లాక్‌లో అమ్మితే దుకాణాల లైసెన్సును రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐలు సీతయ్య, మంజుల, సీఈఓ చిలువేరు లక్ష్మీనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గడ్డిపల్లి విత్తనశుద్ధి కేంద్రాల తనిఖీ

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో గల విత్తన తయారీ కేంద్రాలను స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేశారు. విత్తన నమూనాలను సేకరించి హైదరాబాద్‌లోని విత్తన పరీక్షా కేంద్రాలకు పంపించారు. అలాగే అగ్రి యూనివర్సిటీ అనుమతి పొందిన వాళ్ల వద్దే విత్తనాలు తీసుకు వస్తున్నారా లేదా అని ఆరా తీశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని సూచించారు. తనిఖీల్లో టాస్క్‌ఫోర్స్ సీఐ, ఎస్ఐ, ఏఓ పాల్గొన్నారు.

విత్తనాల కొరత లేకుండా చూడాలి

కోదాడ టౌన్ : వానకాలం సీజన్ మొదలవుతున్నందున నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను రైతాంగానికి కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వర్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతియేడు నకిలీ విత్తనాలు, పురుగు మందుల వల్ల రైతులు నష్టపోతున్నారన్నారు. ఫెస్టిసైడ్స్, ఫర్టిలైజర్ షాపులపై వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ నిరంతరం కొనసాగేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

పెన్‌పహాడ్, జూన్ 1 : వేర్వేరు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటనలు మండలంలోని అనంతారం, దూపాడ్ గ్రామంలో శుక్రవారం జరిగాయి. ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. అనంతారం గ్రామానికి చెందిన ఐతరాజు చెన్నయ్య (49) మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో కమ్యూనిటీ కో ఆర్డినేటర్‌గా పని చేస్తున్నాడు. విధులు ముగించుకుని తన బైక్‌పై గ్రామానికి తిరిగి వెళ్తుండగా బర్రె ఢీకొట్టింది. దాంతో రోడ్డుపై పడడంతో తలకు బలమైన గాయమైంది. చికిత్స కోసం సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. చెన్నయ్యకు భార్య ప్రమీల, కూతురు, కొడుకు ఉన్నారు. మరొక ఘటనలో దూపాడ్‌కు చెందిన పిన్నెని యల్లయ్య (52) తన ఇంట్లో ఉన్న సంపు వద్ద స్నానం చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో సంపుకు ఉన్న విద్యుత్ మోటర్ వైర్ డ్యామేజీ కావడంతో తీగ కాలుకు తగులడంతో షాక్‌కు గురయ్యాడు. ఈ క్రమంలో సంపు మీద పడడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు.

నాడు జలకళ.. నేడు వెల వెల

● అర్వపల్లి మండలంలో ఒట్టిపోయిన చెరువులు
● మళ్లీ బోర్లు వేయిస్తున్న రైతులు

నాడు కాళేశ్వరం జలాలతో మండు వేసవిలోనూ జలకళను సంతరించుకున్న బొల్లంపల్లి ఊర చెరువు

అర్వపల్లి, జూన్ 1 : బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మండలంలో దాదాపు 100కు పైగా చెరువులు, కుంటలు కాళేశ్వరం జలాలతో మండు వేసవిలో కూడా జలకళను సంతరించుకుని నిండుకుండలా కళకళలాడాయి. బోర్లు, బావుల్లో పుష్కలంగా నీరు ఉండి సాగు, తాగునీరుకు ఎలాంటి ఇబ్బంది కలుగలేదు. కాగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో వారబందీ పద్ధతిలో నీళ్లు వదలడం అదికూడా తక్కువ పరిమాణంలో విడుదల చేయడంతో ఏ ఊరిలో ఒక్క చెరువు కూడా నిండని దుస్థితి ఏర్పడింది. దాంతో ప్రస్తుతం గ్రామాల్లోని చెరువులన్నీ 90 శాతం వరకు ఎండిపోయి వెలవెలబోయాయి. నీటి సౌకర్యం లేక రైతులు మళ్లీ బోర్లు వేయిస్తున్నారు. అందుకు నిదర్శనం బొల్లంపల్లిలోని ఊర చెరువు. ఎనిమిదేండ్లుగా కాళేశ్వరం జలాలతో మే నెలలో కూడా నిండు కుండలా ఉండి అలుగు పోసేది. ఈ వేసవిలో ఎండిపోయి దర్శనమిస్తున్నది. చెరువులో నుంచి రైతులు వ్యవసాయ బావులకు నడిచి వెళ్తుండడంతో బాటలు పడ్డాయి. మండలంలో చాలా చెరువుల పరిస్థితి ఇలాగే ఉన్నది.

నేడు చెరువులో నుంచి రైతులు తమ పొలాలకు నడిచి వెళ్తుండడంతో ఏర్పడిన బాటలు